ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0, కనిష్ఠం 23.3




నిజామాబాద్
జిల్లా వార్తలు

5

ఆదివారం 17 ఆగస్టు 2025

- మహిళా సంఘాల్లో చేరాలని వినూత్న ప్రచారం
- మంగళహారతి పసుపు కుంకుమలతో..
- 'మొదటి అమ్మ' వృద్ధుల సంఘం ఏర్పాటు
- 60 ఏళ్లు దాటిన మహిళలకు ప్రత్యేక సంఘాలు
- బ్యాంకు ఖాతా సైతం తెరుస్తున్న అధికారులు



నచ్చజెప్పి.. బొట్టుపెట్టి..

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భద్రత, సామాజిక గుర్తింపునిచ్చిన మహిళా సంఘాలు ఇప్పుడు మరింత విస్తృతమవుతున్నాయి. 60 ఏళ్లు దాటిన కారణంగా గతంలో సంఘాల నుంచి తొలగించిన మహిళలకు తిరిగి సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో కార్యాచరణ చేపడుతున్నారు. ఇది వృద్ధ మహిళల్లో ఆశలను చిగురింపజేస్తోంది. మళ్లీ సంఘంలో చేరి తమ అనుభవాన్ని, నైపుణ్యాన్ని తోటి సభ్యులతో పంచుకోవడానికి అవకాశం లభిస్తుంది. కిశోర బాలికలు, దివ్యాంగులు, వృద్ధులకు సహకార సంఘాల్లో సభ్యత్వానికి ప్రభుత్వ అనుమతి లభించింది.

-ఎర్గట్ల, ఆంధ్రజ్యోతి

సండే స్పెషల్ SUNDAY SPECIAL

మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి ఐకేపీ ఆధ్వర్యంలో వినూత్నమైన ప్రచారాలు చేస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు సంఘాల్లో లేని వారిని గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటుకై ఏర్గట్ల మండలంలో వినూత్నంగా నచ్చ జెప్పి - బొట్టు పెట్టి మరి ఐకేపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలో ఐకేపి ఆధ్వర్యంలో ఐకేపి ఏపిఎమ్, ఐకేపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగాధర్ తన సిబ్బంది, గ్రామ సమాఖ్య ప్రతినిధులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. మంగళహారతి, పసుపు కుంకుమలతో బొట్టు పెట్టి మహిళలను సంఘాల్లో చేరాలని ఆహ్వానిస్తున్నారు. 60 ఏండ్లు దాటిన వృద్ధులకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని, వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సుదుపాయాలు కల్పించబోతుందని వివరించారు. వికలాంగులు తప్పనిసరిగా సంఘాల్లో చేరాలని, 15 నుంచి 18 సంవత్సరాలలోపు కిషోర బాలికలతో కూడా ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేసి వారికి పొదుపు పాఠాలు నేర్పాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, జిల్లాలోనే మొదటిసారిగా ఏర్గట్ల మండలంలో ఈ సర్వేలో భాగంగా రెండు రోజుల్లోనే అమ్మ వృద్ధుల మహిళా సంఘం ఏర్పాటు చేసి బ్యాంక్ ఖాతా సైతం తీయడం



బొట్టుపెట్టి పొదుపు సంఘంలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

(మిగతా 8వ పేజీలో)

జ్వరాల కాలం
జర పైలం

- జిల్లాలో విజృంభిస్తున్న విషజ్వరాలు
- జీజీహెచ్‌ను తనిఖీ చేసిన డీఎంఈ

నిజామాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రస్తుతం భారీవర్షాల నేపథ్యంలో జిల్లాలో విషజ్వరాలు క్రమంగా ప్రబలుతున్నాయి. ఈనేపథ్యంలో జనవరి నుంచి ఇప్పటివరకు జిల్లాలో 286 డెంగీ కేసులు నమోదయ్యాయి. సీజనల్ జ్వరాలతోపాటు డెంగ్యూ జ్వరం సైతం జిల్లాలో విస్తరిస్తుంది. వాతావరణంలో వస్తున్న మార్పులు, వర్షాల వల్ల మరిన్ని సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. వర్షం నీరు నిలువ ఉండటంతో దోమలు పెరిగి డెంగీ, మలేరియా జ్వరాలు వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ఈనెలలో ఇప్పటివరకు 30కి పైగా, వారం రోజులుగా నిజామాబాద్ నగరంలో 60కి పైగా కేసులు నమోదు అయ్యాయి.

జీజీహెచ్‌ను తనిఖీ చేసిన డీఎంఈ.

ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ నరేంద్ర కుమార్‌తోపాటు వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్‌లను ఉమ్మడి జిల్లాస్పెషల్ ఆఫీసర్లుగా నియమించింది. సీఎంతోపాటు వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డితోపాటు నిజామాబాద్ జిల్లాలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు జిల్లా (మిగతా 8వ పేజీలో)



మాట్లాడుతున్న డీఎంఈ నరేంద్రకుమార్, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

ఎమర్జెన్సీ మందులను అందుబాటులో ఉంచాలి

- వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

8



నగరంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్



వర్నిలోని జలాల్‌పూర్ శివారులో వరద ప్రాంత రోడ్డును పరిశీలిస్తున్న సీపీ

ముసురుకున్న వర్షం

- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద
- 1లక్షా 4వేల 879 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- జిల్లాలోని చెరువుల్లోకి చేరిన నీరు
- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- అలుగుపారుతున్న చెరువులు
- పలు ప్రాంతాల్లో రాకపోకల నిలిపివేత
- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్.. అప్రమత్తంగా యంత్రాంగం

జిల్లా అంతటా ముసురు పెట్టి ఏకదాటిగా వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు జిల్లాలో అన్నిచోట్ల వర్షం కురిసింది. భారీ వర్షాల సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే గ్రామాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు. వదలకుండా కురిసిన వర్షంతో జిల్లా అంతటా చెరువులు, కుంటలు జలమయమయ్యాయి. పలు చోట్ల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

నిజామాబాద్, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వర్షాలకు రేంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరికి వరద నీరు పెరిగింది. కోస్లీ వద్ద గోదావరి నీటి ప్రవాహం పెరిగింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సైతం భారీగా వరద వస్తోంది. మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి శనివారం సాయంత్రానికి లక్షా 4వేల 879 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. నిజామాబాద్ నగరంతో పాటు బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందల్వాయి మండలం జానకీబాయి చెరువు అలుగు పారుతుండటంతో పర్యాటకులను అధికారులు అనుమతించడం లేదు. ఆలూర్ మండల కేంద్రంలో వర్షం వల్ల ఇళ్లు కూలగా ఎంపీడీవో పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా సరాసరి వర్షపాతం 2 సెంటీమీటర్లు నమోదు కాగా జిల్లాలో అత్యధికంగా కోటగిరిలో 63.4, వర్నిలో 53.9, మోపాల్‌లో 45.8, రుద్రూర్‌లో 43.1, ఇందల్వాయిలో 33.1, వేల్పూర్‌లో 32.2, డిచ్‌పల్లిలో 29.8, బాల్కొండలో 27.7, ధర్పల్లిలో 23.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్ని మండలం జలాల్‌పూర్ వద్ద లోలెవల్ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో బడాపహాడ్ మార్గంలో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. పోతంగల్ మండలం కొల్లూరు, దోమలెడిగ వద్ద లో లెవల్ వంతెనపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో అధికారులు పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణకు ఆ మార్గం గుండా రాకపోకలు నిర్వహిస్తుండటంతో ప్రమాదాలు జరగకుండా ఆమార్గంలో రాకపోకలను నిలిపివేశారు. బోధన్ డివిజన్‌లోని హంగర్గ - కొప్పర్గ గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండటంతో పంట పొలాలు మునిగిపోయే అవకాశం ఉండగా వాటిని అధికారులు పరిశీలించారు. నవీపేట మండలం కోస్లి వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని అధికారులు పరిశీలించారు. ధర్పల్లి - వాడి మధ్య ముత్యాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మంచిప్ప, అమ్రాబాద్, ఎల్లమ్మకుంట, యాచారంల మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గాంధారికి రాకపోకలు నిలిచిపోయాయి. ఇందల్వాయి-సిర్నాపల్లి మధ్య ఒర్రె ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిపివేశారు. నిజామాబాద్ ఆర్‌డీవో రాజేంద్రకుమార్ వాగును పరిశీలించారు.

అలుగు పారుతున్న చెరువులు

జిల్లాలో విస్తరంగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో చెరువులు అలుగు పారుతున్నాయి. కోటగిరి మండలం (మిగతా 8వ పేజీలో)

కృష్ణం వందే జగద్గురుమ్

- ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
- ఆలయాల్లో నామకరణోత్సవాలు
- శ్రీకృష్ణుడికి నీరాజనాలు పలికిన భక్తజనం



ఛత్రపతి శివాజీ మహారాజ్, అంబేద్కర్, వీర్ సావర్కర్ కమిటీ ఆధర్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉట్టి కొడుతున్న యువకులు



రాధాకృష్ణుల వేశధారణలో నృతం చేస్తున్న యువతులు

నిజామాబాద్‌కల్చరల్, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ పరమాత్మ మమ్మల్ని చల్లగా చూడవయ్య అని వేడుకుంటూ పూజించారు. జిల్లా వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో కొలువుదీరిన శ్రీకృష్ణుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకపూజలు జరిపారు. పలు ఆలయాల్లో సామూహిక శ్రీకృష్ణ పూజలు నిర్వహించగా మరి కొన్ని ఆలయాల్లో విశేష పుష్పార్చన పూజలు జరిపారు. ఆలయాల్లో ఉదయం ప్రారంభమైన కృష్ణాష్టమి వేడుకలు సాయంత్రం వరకు కొనసాగాయి. శివాజీ నగర్‌లోని గీతాభవన్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజలో భక్తులు లక్ష పుష్పార్చన పూజలు చేశారు. అనంతరం స్వామిని ఉయ్యాలలో ఉంచి నామకరణం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కిషన్, నాగరాజు, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు. దుబ్బలోని శ్రీకృష్ణ ఆలయంలో యాదవ సంఘం ప్రతినిధులు శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కంఠేశ్వర్ ప్రాంతంలోగల మారుతినగర్ మురళీకృష్ణ ఆలయం లో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి నామకరణోత్సవం, పల్లకిసేవ జరిపారు. ఇంద్రపూర్ కాలనీలో యాదవ సంఘం ఆధ్వర్యంలో (మిగతా 8వ పేజీలో)

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- గోపాలుడి వేశధారణలో అలరించిన చిన్నారులు

...... వివరాలు 6లో

ఎకో బ్యాగ్స్..

- వచ్చేనెల నుంచి రేషన్ బియ్యం కోసం ప్రత్యేక బ్యాగులు
- ఎంఎల్ఎస్ పాయింట్లకు చేరిన బ్యాగులు



ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేయనున్న బ్యాగ్ ఇదే..

నిజామాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం మరో కానుకను ఇవ్వనుంది. ఇప్పటికే మూడునెలల సన్నబియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసిన ప్రభుత్వం వచ్చేనెల సెప్టెంబర్ నుంచి పంపిణీ చేయనున్న రేషన్ బియ్యంతో పాటు ఉచితంగా బ్యాగులను ఇవ్వనుంది. పర్యావరణ హితం కోసం వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను రేషన్ కార్డుదారులకు ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఇప్పటికే ఎంఎల్ఎస్ పాయింట్లకు బ్యాగులు చేరుకున్నాయి. రేషన్ బియ్యంతో పాటు కోటాకు అనుగుణంగా రేషన్ కార్డుదారుల సంఖ్యను బట్టి ఆయా రేషన్ షాపులకు బ్యాగులను ఇవ్వనున్నారు. వచ్చేనెల నుంచి రేషన్ బియ్యాన్ని ఈ బ్యాగుల ద్వారా (మిగతా 8వ పేజీలో)

బంజారా నాయకుల అరెస్టు

- పోలీస్ స్టేషన్ ను ముట్టడించిన బంజారాలు
- సంఘటన స్థలానికి ఏసీపీ

ఇందల్వాయి, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): ఇందాల్వాయి మండలంలోని బంజారా నాయకుల అరెస్టు ఉద్రిక్తతకు తెరలేపింది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బంజారాలు పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. అరెస్టుచేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. మండలంలోని 787 సర్వేలో గల స్థలంలో బంజారాలు తీజ్ పండుగ శనివారం నుండి నిర్వహిస్తామని పనులు చేపట్టగా ఆ స్థలం కోర్టు పరిధిలో ఉందని ఎలాంటి పనులు, పండుగలు చేపట్టరాదని పోలీసులు పేర్కొన్నారు. దీంతో పోలీసులు శనివారం రమేష్‌నాయక్, సదర్ రాజు నాయక్, తుకారాం నాయక్, అంబర్ సింగ్‌లను ముందస్తుగా శనివారం ఉదయం అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ విషయం తెలుసుకున్న బంజారా నాయకుల మూకుమ్మడిగా పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ సందీప్ చెప్పిన (మిగతా 8వ పేజీలో)



పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన బంజారా నాయకులు

గణపతి విగ్రహాలకు
అనుమతి తప్పనిసరి

- పోలీస్ కమిషనర్ సాయిచైతన్య
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సుభాష్‌నగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలకు ఇబ్బంది కలిగించేలా విగ్రహాలను ప్రతిష్ఠించొద్దని పేర్కొన్నారు. విగ్రహాలను రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రభుత్వ భవనాల స్థలాల్లో ఏర్పాటు చేయొద్దని తెలిపారు. విగ్రహాల ఏర్పాటుకు కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందాలని పేర్కొన్నారు. ఎక్కువశబ్దంతో డీజేలను ఏర్పాటు చేయొద్దని, రాత్రి 10గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డీజేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధమని తెలిపారు. డీజేల కొరకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఊరేగింపులకు, సభలకు అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. 500 మందికంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తే 72 గంటల ముందు పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వులు ఈనెల 16 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.

శిథిలం.. వానొస్తే భయం

- కూలిపోయే స్థితిలో సర్కారు కార్యాలయాలు
- కురుస్తున్న కప్పులు, ఊడుతున్న పెచ్చులు
- ప్రమాదకరంగా ఎంపీడీవో, మునిసిపల్ బిల్డింగులు

బోధన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఎంపీడీవో, మునిసిపల్ కార్యాలయాలు కురుస్తున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టిన ఈ భవనాలన్నీ భారీ వర్షాలకు ఎప్పుడు కూలుతాయోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు. శిథిల భవనాల్లో విధులు నిర్వహించడానికి జంకుతున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మునిసిపల్ కార్యాలయం, పోలీస్ క్వార్టర్లు భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయి. నిజాంకాలంలో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయంలో కప్పుపెచ్చులూడి పడిన ఘటనలు ఉన్నాయి. సబ్‌కలెక్టర్, తహసీల్దార్,ఎస్‌టీవో కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉన్నాయి. కొత్త భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు లేకపోవడంతో కొన్ని ప్రభుత్వ భవనాలు శిథిలావస్థలో ఉన్న ఆ భవనాల్లోనే కొనసాగుతున్నాయి.



ఎంపీడీవో కార్యాలయంలో పెచ్చులూడిన దృశ్యం



బోధన్ ఎంపీడీవో కార్యాలయం దృశ్యం

ఒకే కాంప్లెక్స్‌లో భవనాలు నిర్మిస్తే మేలు

జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నూతన డిజైన్‌లతో కాంప్లెక్స్ భవన సముదాయాలను నిర్మాణం చేపట్టింది. డివిజన్ కేంద్రాలలో కాంప్లెక్స్ భవనం నిర్మించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే (మిగతా 8వ పేజీలో)

కుక్కల దాడిలో
బాలుడికి గాయాలు

- జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు
- మాధవనగర్‌లో పెరిగిన కుక్కల బెడద
- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

మోపాల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని మాదవనగర్ గ్రామంలో కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మాదవనగర్ కమ్మ (మిగతా 8వ పేజీలో)



కుక్కలు దాడిలో గాయపడిన బాలుడు

పంట తెగుళ్లపై రైతులు జాగ్రత్తలు వహించాలి

● ఏడీఏ అలీమ్ అహ్మద్



కందకుర్తి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ

రెంజల్,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పంట తెగుళ్ల వచ్చే అవకాశం ఉండడంతో రైతులు పలు జాగ్రత్తలు వహించాలని బోధన్ ఏడీఏ అలీమ్ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని నీలా రైతు వేదికతో పాటు కందకుర్తి గోదావరి పరివాహ ప్రాంతం వద్ద పంటలను మండల వ్యవసాయాధికారి సిద్దిరామేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. గోదావరి నది ప్రవాహం అధికంగా ప్రవహించడంతో అటువైపు ఉన్న రైతుల పంటలు నీట మునిగే ఆస్కారం ఉండడం చేత రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. నీట మునిగిన పంటలకు తేలిన తర్వాత పిచికారి చేయాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో పంటలు తెగుళ్ల బారిన పడతాయని తెగుళ్ల నివారణ కోసం వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలన్నారు. అనంతరం నీలా రైతు వేదికలో రైతుల పంట పొలాలు నష్టం జరిగితే వాటి వివరాలను అందించాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిలు తదితరులున్నారు.

ప్రతీ ఒక్కరు సేవ దృక్పదాన్ని అలవర్చుకోవాలి

● బోధన్ కోర్టు న్యాయ అధికారి శేషతల్ప సాయి



శవ పేటికను అందజేస్తున్న దృశ్యం

బోధన్,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు సేవ దృక్పదాన్ని అలవర్చుకోవాలని బోధన్‌కోర్టు న్యాయ అధికారి శేషతల్ప సాయి అన్నారు.శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందజేస్తే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సేవ దృక్పదాన్ని అలవర్చుకోవాలని, ప్రజలకు మౌలిక సదుపాయలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి అధ్యక్షుడు కృష్ణ మోహన్ ఫ్రీజర్ బాక్స్‌ను 13వ వార్డు కమ్యునిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌసోద్దీన్, లయన్స్ ప్రతినిధులు చక్రవర్తి, శ్రీనివాసరాజు, కేవీసత్యనారాయణ, వెంకటేశ్వర్ రావు, ప్రసాద్, రాధాకృష్ణ మూర్తి,రాజాబాబు, వార్డు సభ్యులు యాదగిరి, రమేష్, నాగరాజు,నాగభూషణం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

భిక్కనూరులో రోడ్డు ప్రమాదం

● కుక్కను తప్పించబోయి స్తంభం, కల్వర్టును ఢీకొన్న కారు
● ఐదుగురికి గాయాలు



భిక్కనూరులో రోడ్డు ప్రమాదం, పలువురికి గాయాలు

భిక్కనూరు,ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సంవత్సరాల పాటు అరబ్(ఖతర్) దేశంలోపని చేసి సెలవులపై స్వదేశానికి వచ్చిన ఇద్దరు వారి కుటుంబ సభ్యులతో సంతోషంతో కారుతో ఇంటికి వెళ్తుండగా అనుకోని రోడ్డు ప్రమాదంతో వారిరువురితో వారి కుటుంబసభ్యులు ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన భిక్కనూరు మండలం బీటీఎస్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే కమ్మరిపల్లి మండలం రాయికల్ గ్రామానికి చెందిన రాజశేఖర్, ఆర్మూర్ మండలం పీప్రీ గ్రామానికి చెందిన బొమ్మెన సాయికుమార్ ఇద్దరు అరబ్ దేశంలో పనిచేసి సెలవులపై స్వదేశానికి వచ్చారు. వీరికి పీప్రీ గ్రామానికి చెందిన బొమ్మెన లక్ష్మీ, ఆర్మూర్‌కు చెందిన మాంసంసాయికుమార్, బడా భీంగల్‌కు చెందిన ఓరుగంటి మహి పాల్‌కు చెందిన కారులో శంషాబాద్ విమానాశ్రయానికి తెల్లవారు జామున వెళ్లి వారికి స్వాగతం పలికి వారందరూ కలిసి కారులో ఇంటికి బయలు దేరారు. మార్గమధ్యంలో భిక్కనూరు మండలం బీటీఎస్ సమీపానికి చేరుకో గానే 44వ జాతీయరహదారిపై కుక్క అడ్డు రావడంతో తప్పించ బోయి ప్రమాదవశాత్తుకారు అదుపుతప్పి జాతీయ రహదారిపై జీఎంఆర్ ఏర్పాటు చేసిన విద్యుత్‌స్తంభాన్ని, కల్వర్టును ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న ఐదు గురికి గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరు కుని గాయ పడిన వారి జీఎంఆర్, 108 వాహనాల్లో జీఎంఆర్, స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా వీరిలో మాంసం సా యికుమార్‌ను మెరుగైనా చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. కాగా రోడ్డు ప్రమాదం కారణంగా కాసేపు జాతీ యరహ దారిపై వాహనాలు నిలిచిపోగా పోలీసులు ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఎల్లారెడ్డిరూరల్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి):పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైమహేష్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్లపేట గ్రామశివారులో శుక్రవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 10మందిని పట్టుకోగా మరో నలుగురు పరారయ్యారని తెలిపారు. వారివద్ద నుంచి 10 మొబైల్‌ఫోన్లు,రూ.43,150లు,11ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరిం చారు.

22న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలి

● రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

మోర్తాడ్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సమావేశం ఈ నెల 22న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి న్యూ అంబేద్కర్ భవనంలో జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయం, వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాల గురించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ పై తీర్మాణం చేసి 9వ షెడ్యుల్‌లో చేర్చమని శాసన సభలో ఆమోదించి రాష్ట్రపతికి పంపినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని మూర్తి ఆరోపించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోకపోతుల నరేందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని జిల్లాకు చెందిన అన్ని గ్రామాల కులసంఘాలు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు అందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



గోపికల వేషధారణలో చిన్నారులు



రాధాకృష్ణుడి వేషధారణలో చిన్నారులు



చిన్నారులు ఉట్టికొట్టే దృశ్యం

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మోస్రా/ కోటగిరి/ముప్కాల్/ఆర్మూర్‌టౌన్/ రెంజల్/భీమ్‌గల్/ఆర్మూర్/వర్ని/బోధన్/ నవీపేట/వేల్పూర్/ఎడపల్లి,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి):మండలంలోని నలంద విద్యానిలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని పాఠశాల వ్యవస్థాపకుడు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో శ్రీకృష్ణ, గోపిక రాధమ్మ వేషధారణలతో నాటిక కార్యక్రమం చేయించామని ఈ నాటకాన్ని తిలకించిన విద్యార్థుల తల్లీదండ్రులు చాలా బాగుందని విద్యార్థులను అభినందించారని ఆయన అన్నారు. అనంతరం శ్రీకృష్ణుడికి ఇష్టమైన ప్రత్యేక ఉట్టిని తయారు చేసి విద్యార్థులచేత ఉట్టి కొట్టించామని ఈ కార్యక్రమం వలన విద్యార్థులలో ప్రత్యేక ఆనందాన్ని చూశామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండాలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని బంజారా సోదరులు భోగ్‌బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు సీతారాం, రవి, తారాసింగ్, కిషన్, ఫకీరా పాల్గొన్నారు. ముప్కాల్, బాల్కొండ మండలాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముప్కాల్ మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా ఊరేగింపు నిర్వహించి మార్కెట్ యార్డ్‌వద్ద ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. సరస్వతి శిశుమం దిర్‌లో విద్యార్థినిలు గోపిక వేశంలో, విద్యార్థులు కృష్ణుడి వేషంలో చక్కగా అలంకరించుకుని ఉట్టికొట్టే కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.ఆర్మూర్‌టౌన్‌లోని పలువురు కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాధ కృష్ణుల ప్రతిమలను అలంకరించి పలురకాల పిండి వంటలను చేసి నైవే ద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే తమ చిన్నారులకు రాధ కృష్ణ వేషదారణను అలంకరించారు.రెంజల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలో కృష్ణ మందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కందకుర్తి కేశవ శిశు మందిర్‌లో విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమ్‌గల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పట్టణ ప్రజలు శనివారం జరుపుకున్నారు. శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమా లు చేపట్టారు. అనం తరం ఉట్టికొట్టి కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనంతరం పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ బసం త్‌రెడ్డి విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవికుమార్, ఏవో నర్సారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో శనివారం గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్ని మం డలంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనం గా జరిగాయి. మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామా ల్లో బాల బాలికలు శ్రీ కృష్ణుడు, గొల్ల భామల వేషధా రణతో ఆకట్టుకున్నారు. యువకులుఉట్టి కొడుతూ సంబ రాలు చేసుకున్నారు. బోధన్ పట్టణంలోని శ్రీ కోట మైసమ్మ, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్, లోకేష్, కృష్ణ, సుధాకర్, కిషోర్, లింగం, రాకేష్, కైలాస్, సన్ని, కార్తీక్, అజయ్, విష్ణు, చేతన్, సాత్విక్, అనిరుద్, సాయి, పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని గంజ్ రోడ్డులో గల శ్రీ రాధాకృష్ణ మందిరంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ భగవనుడికి అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మనోజ్ పఠక్, సంజిత్ పాండే ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్ రావు కులకర్ణి, కోశాధికారి పబ్బమురళి, రవీందర్ యాదవ్‌తో పాటు పట్టణ ప్రముఖులు, శ్రీకృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మండలంలోని పలు గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు తమ ఇళ్లలో శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ ధరించి అందరిని ఆకట్టుకున్నారు. పలుచోట్లయువకులు ఉట్టి పగులగొట్టారు. వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ సంఘం మహిళలు మంగల హారతులతో ఉట్టి కొట్టే కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాధ కృష్ణుల వేషాధారణతో చిన్నారులు ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమం లో వేదపండితులు రఘురామ చార్యులు, యాదవ సం ఘం కార్యవర్గ సభ్యులు అంగొల్ల సుమన్, రవీందర్, అనంత్, సంతమల్లు, అశోక్, యాదవ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు శ్రీకృష్ణ, గోపిక రాధమ్మ వేషధారణలతో అలరించారు. జానకంపేట గ్రామంలో శివపుత్ర గణేష్ మండలి ఆధ్వ ర్యంలో 1వ వార్డులో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిన్నారులతో ఉట్టి కొట్టించారు. ఈ కార్యక్రమంలో పాపాయి శేఖర్, రాజలింగం, ఉప్పు సాయిలు, ఉప్పు లక్ష్మన్, మిద్దె శ్రీధర్, చిన్న పిల్లలు తదితరులు ఉన్నారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



కోస్లీలో గోదావరి ప్రవాహన్ని పరిశీలిస్తున్న అధికారులు



మహాలక్ష్మీ కాలనీలో రోడ్డులో ఏర్పడిన నీటి గుంతలు



బొప్పాపూర్‌లో లెవెల్ బ్రిడ్జిని..



ఆర్మూర్‌లో..



శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో



పారుతున్న బెల్లాల్ చెరువు అలుగు

కోటగిరి/బోధన్/రెంజల్/భీమ్‌గల్/ఎడపల్లి/నవీపేట/రుద్రూరు/ఆర్మూర్‌టౌన్/భీమ్‌గల్/ముప్కాల్/కమ్మర్‌పల్లి,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పొతంగల్ మండలాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. పలుచోట్ల పంట పొలాలు నీట మునిగాయి. రాంగంగానగర్, హంస్స గ్రామాల లోలెవెల్ వంతెనపై నుంచి రాకపోకలు నిలిపివేశారు. పోతంగల్ తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవో చందర్ వరద ప్రాంతాలను పరిశీలించారు. లోలెవెల్ వంతెన వద్ద రాకపోకలు నిలిపివేస్తూ వాహనాలను అడ్డుగా పెట్టారు. కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ కల్వర్టు పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. కోటగిరి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ నవదీష్ గౌడ్ దెబ్బతిన్న కల్వర్టుకు మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్ధరించారు. భారీ వర్షాలకు యాద్గార్‌పూర్, వల్లభాపూర్ చెరువులు పూర్తిగా నిండి అలుగులు పారాయి. పొతంగల్, లింగాపూర్, కోటగిరితో పాటు ఆయా గ్రామాల్లోని చెరువులు నిండుకుండలా మారాయి. భారీ వర్షానికి మంజీర నదికి వరద పోటెత్తింది. మంజీర నదిలో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో చుట్టు పక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూచించారు. బోధన్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలతో పాటు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ చెరువు అలుగు పొంగి ప్రవహిస్తుంది. కొప్పర్గ, హంగర్గ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని బోధన్ తహసీల్దార్ విఠల్, ఎంపీవో మధుకర్ అన్నారు. శనివారం హంగర్గ, కొప్పర్గ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా హంగర్గ గ్రామ శివారులోని పరిసరాలను పర్యవేక్షించారు.రెంజల్‌లో వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమానికి వరద నీటి తాకిడి ఏర్పడింది. స్థానికంగా కురువడమే గాక ఎగువ ప్రాంతమైన మహరాష్ట్రలోని విష్ణుపురి, బాబ్లీ ప్రాజెక్టులు తెరవడంతో వరద నీరు ఎగువ ప్రాంతమైన కందకుర్తి నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు తరలి అక్కడి నీటి మట్టాన్ని పెంచుతుంది. హరిద్ర, మంజీరా, గోదావరి నదుల వెంబడి నీటి తీవ్రత అధికంగా కనిపిస్తుంది. గురువారానికి పుష్కర ఘాట్ల వద్ద నది ఒడ్డున ఉన్న పురాతన శివాలయం వద్ద అధికంగా నీరు చేరింది. బ్రిడ్జి వద్ద కూడా వంతెనను చేరువగా నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ ప్రాంతం నుండి నీటి ఉధృతి అధికంగా ఉండడం చేత మరింత నీటి మట్టం పెరిగే అవకాశం ఉంది.ఆలూర్ మండలం లోని పలు గ్రామాలను ఎంపీడీవో గంగాధర్ శనివారం పరిశీలించారు.భీమ్‌గల్‌లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పట్టణ కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలలో వర్షం నీరు చేరడంతో శనివారం తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు.

మున్సిపల్ కేంద్రంలో పురాతన భవనా లలో నివసిస్తున్న వారిని కమీషనర్ ఆధ్వర్యంలో పునరా వాస ప్రాంతాలకు తరలించారు.మండలంలోని ఎడపల్లి పెద్ద చెరువు, ఠాణాకలాన్ గ్రామ శివారులో గల అలీసాగర్ చెరువుతో పాటు మండలంలోని పలు చెరువులను మండల ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి, ఇరిగేషన్ ఈఈ బలరాం, డీఈ లోక్యా నాయక్, ఎడపల్లి ఏఈ కుషాల్, ఆర్.ఐ. జయ ప్రకాష్ తదితరులు ఉన్నారు. నవీపేట మండలంలోని కోస్లీ శివారులోని గోదావరి పరివాహక ప్రాంతాన్ని శనివారం తహసీల్దార్ వెంకట రమణ, ఏవో నవీన్ కుమార్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వినోద్, పలువురు రైతులు పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రం లోని జాకోర ఎక్స్ రోడ్డులో భారీ వర్షాల కారణంగా సత్య నారాయణ పురం గ్రామ పంచాయతీ సిబ్బంది నివారణ చర్యలు చేపట్టారు. కార్యదర్శి సాయిలు ఆధ్వర్యంలో పం చాయతీ సిబ్బంది రోడ్డుకు ఇరువైపుల పెద్ద మొత్తంలో మురికి, బురద నీరు నిలిచింది. ప్రజలు ఇంటి పరిసరాల్లో నీటినిల్వలు ఉంటే తమ కు సమాచారం ఇవ్వాలని కార్యదర్శి సాయిలు కోరారు.మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో తహసీల్దార్ మోస్రా బి.రాజశేఖర్ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిన ఇళ్లను, శిథిలావస్థకు చేరిన ఇళ్లను, పునరావాస కేంద్రమును పరిశీలించారు.తహసీల్దార్ వెంట పంచాయతీ కార్యదర్శి టి.రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు ఉన్నారు. రుద్రూరు: గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామానికి వెళ్లే రహదారి వద్ద లోలెవెల్ బ్రిడ్జిపై నుండి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బారీకేడ్లు ఏర్పాటు చేసి రుద్రూర్-బొప్పాపూర్ గ్రామానికి రాకపోకలు నిలిపివేశారు. లోలెవెల్ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వర్షపు నీటి ఉద్రిక్తతను శనివారం తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో భీంరావు, ఎస్ఐ సాయన్న, రిగేషన్ ఏఈ శృతి, పంచాయతీ రాజ్ ఏఈ పవన్, పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్‌దాస్‌లు పరిశీలించారు. రుద్రూర్ నుండి బొప్పాపూర్, బొప్పాపూర్ నుండి రుద్రూర్ వెళ్లే ప్రయాణికులు ఈ దారి వెంట ప్రయాణం చేయవద్దని, కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో ప్రధాన రోడ్లలో కురిసిన వర్షానికి నీటి గుంతలు ఏర్పడి బురదమయం కావడంతో ప్రజలు అవస్థలను ఎదుర్కొంటున్నారు. 18 మిల్లీ మీటర్లు వర్షం నమోదైనట్లు డిప్యూటి తహసీల్దార్ సుజాత తెలిపారు. పట్టణంలోని హస్నాబాద్ కాలనీ, మహాలక్ష్మీ కాలనీ, హౌజింగ్‌బోర్డు కాలనీలోని ప్రధాన రోడ్లలో కురిసిన వర్షానికి గుంతల మయం కావడంతో వాహనదారులు రోడ్లపై వెళ్లాడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. భీమ్‌గల్‌లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పట్టణ కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలలో వర్షం నీరు చేరడంతో శనివారం తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, ఎంపీడీవో సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు.

ముప్కాల్‌లో శనివారం ఉదయం నుంచి ఎడతెరుపు లేకుండా వర్షం పడడంతో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పంట పొలాల్లో నీళ్లతో కళకళలాడాయి. ఈ సందర్భంగా మండల అధికారులు మండల తహీల్దార్ మాట్లాడుతూ రాగల 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక దారిచేశారు. భారీ వర్షాలతో ఇబ్బందులు ఏర్పడితే కంట్రోల్ రూంకు కాల్ చేయాలని సూచించారు. కంటోల్ నెంబర్ 7013793521 నంబర్‌కు పోన్ చేయాలని ఆయన తెలిపారు. కమ్మర్‌పల్లి నుంచి ఉప్లూర్ గ్రామానికి వెళ్లే ప్రదాన రహదారి వరద కాలువ వద్ద వర్షాలకు తెగి ప్రమాదకరంగా మారిన కల్వర్టును కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్, తహసీల్దార్ జి. ప్రసాద్ శనివారం సందర్శించి పరిశీలించారు.ఈ విషయం తెలుసుకున్న అధికారులు గుంతను పరిశీలించి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక పోలీసుల సహకారంతో భారీ గేట్లనుఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీనాయకులు దేవేందర్,లక్ష్మణ్,ఆర్ఐసతీష్,కార్యదర్శిజమున, ఉన్నారు.

ప్రమాదకరంగా శర్బత్ కెనాల్ రోడ్డు

▸ అనిల్ టాకీస్ కల్వర్టు పనులను పరిశీలించిన సీపీ
▸ ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

బోధన్,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): బోధన్ ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సీపీ సాయి చైతన్య అన్నారు. శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన పట్టురా పట్టు హైలెస్సా. పట్టు తప్పిందా గోవిందా అనే కథనానికి స్పందించారు. ప్రమాదకరంగా శర్బత్ కెనాల్ నుండి మారుతి మందిరం వైపు వెళ్లే కల్వర్టులను పరిశీలించారు. అనంతరం శర్బత్ కెనాల్‌లో కొనసాగుతున్న పనులను, ఏర్పడిన గుంతలను పరిశీలించారు. ఇటువైపుగా భారీ వాహనాలు రాకుండా ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు డైవర్షన్ గురించి సంబంధిత వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కల్వర్టు పైనుండి ఇంటి నిర్మాణాలకు వినియోగించే ఇనుప సామాగ్రి వంటి ప్రమాదకర వాహనాలు వెళ్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అనిల్ టాకీస్ వద్ద కల్వర్టు పనులను పరిశీలిస్తున్న సీపీ

గ్రామాలలో సమస్యలు రాకుండా చూడాలి

» అదనపు కలెక్టర్ అంకిత్



రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఆర్మూర్,ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి):గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందుబాటులో ఉండి గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు.ఈసందర్భంగా మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీవో శివాజీని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పరిస్థితులపై కార్యదర్శులతో మాట్లాడారు. పిప్రి పంచాయితీ కార్యదర్శి మురళి కాంత్‌తో ఫోన్‌లో మాట్లాడిన అదనపు కలెక్టర్ అంకిత్ వర్షాల పరిస్థితులపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శివాజీ, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వేల్పూర్,ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పచ్చ లనడ్కుడ గ్రామంలో శనివారం లబ్ధిదా రులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ చె క్కుల మంజూరు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సునీ ల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డిలకు లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ నాయ కులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్య క్షుడు గుడాల మోహన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కరి గంగాదర్, కాంగ్రెస్ నాయకులు గడ్డాల. నర్సయ్య, గట్టవతల నర్సారెడ్డి, కుర్మ రాజేందర్, నాగేష్, జాపిరి నరేష్, కుర్మ సాయిరాం, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల

ముప్కాల్,ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారెల్లి విష్ణ వారి తండ్రి,అదేగ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నాగరాజు వాళ్ల తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, బద్దం నర్సన్న, శేఖర్, గంగారాం తదితరులున్నారు.

వెంకటేశ్వర ఆలయంలో యజ్ఞహోమం



యజ్ఞహోమం నిర్వహిస్తున్న భక్తులు

వేల్పూర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం జాన్కంపేట గ్రామ శివారులోని కొలిప్యాక క్రాస్ రోడ్డు వద్ద గోదాదేవి వెంకటేశ్వర ఆలయంలో శనివారం యజ్ఞహోమం కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ధ్వజస్తంబానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు హాని చేసే డీజేలు బంద్ చేయాలి



ఎస్‌హెచ్‌వో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్మూర్‌టౌన్,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి):గణేష్ ఉత్సవాల్లో ప్రజలకు హానీ కల్గించే డీజేలను వాడవద్దని వాటిని పూర్తిగా నిషేదించాలని సర్వసమాజ్ అధ్యక్ష కార్యదర్శులు కొట్టాల సుమన్, కర్తన్ దినేష్‌లు శనివారం ఎస్‌హెచ్‌వో సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే గణేష్ నవనాథ ఉత్సవాల్లో పర్యావరణానికి నష్టం కలిగించే పీవోపీ విగ్రహాలను ప్రతిష్టించకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని చెరువులలో నీరు కలుషితం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సర్వసమాజ్ సభ్యులు పాల్గొన్నారు.


నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

బోధన్,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని పాత బోధన్‌లో ఆదివారం తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాగునీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పవర్ సప్లై చెడిపోవడంతో ఆదివారం మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు. కావున బోధన్ పట్టణ ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.


చాందా గ్రామంలో నీటమునిగిన బెల్లూరి అయ్యప్ప ఆలయం


కుంటాల జలపాతం వద్ద వరద


మత్తడి వాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పరవళ్ళు తొక్కుతున్న వరద


గడ్డెన్న ప్రాజెక్టు గేట్ల నుంచి సుద్దవాగులోకి వదులుతున్న వరద

భారీ వర్షాలకు

స్తంభించిన జనజీవనం

- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో ఎడతెరపి లేని వాన
- ప్రాజెక్టుల్లోకి భారీగా చేరుతున్న వరద
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- తాంసీలో 143 సె.మీ. వర్షపాతం నమోదు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పర్యటన

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రెండు రోజులుగా ఎడతెరిపి లేని వానతో ప్రాజెక్టుల్లో భారీగా వరద వచ్చి చేరుతోంది. నీటి నిల్వలు క్రమంగా పెరుగుతున్నాయి. చెరువులు, వాగులు జలకళను సంతరించుకున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు పర్యటిస్తూ సూచనలిస్తున్నారు.


గడ్డెన్న ప్రాజెక్టును పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ అజ్మీర సంకేత్‌కుమార్


సిరికొండలో వరదకు కొట్టుకుపోయిన మొక్కజొన్న పంట

తాంసి, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): తాంసి మండలంలో శనివారం ఉదయం నుంచి భారీవర్షం కురిసింది. కుండపోత వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. తాంసి, కప్పర్ల, పొన్నారి, గిరిగావు గ్రామాల్లోకి వరద భారీగా చేరింది. ఇళ్లల్లోకి నీరు రావడంతో జనం పరుగులు తీశారు. మత్తడి వాగు ప్రాజెక్టు పూర్తిగా నిండిపోవడంతో అప్రమత్తమైన అధికారులు ఐదుగేట్లు పైకి ఎత్తారు. సుమారు 42 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదిలారు. వర్షానికి ఆయా గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. దినమంతా కరెంటు సరఫరా నిలిపివేశారు. పంట పొలాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పత్తి పంటకు తీవ్రనష్టం వాటిల్లింది. తాంసిలో 142 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఉప్పొంగిన వాగులు, వంకలు

నేరడిగొండ: మండలంలో కురిసిన భారీవర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగాయి. కడెం నది పరివాహక ప్రాంతాలలో పంటలకు నష్టం వాటిల్లింది. సేవదాస్ నగర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. కుప్టివద్ద కడెం నది ఉగ్రరూపం దాల్చింది. కోర్టికల్, కుంటాల జలపాతాలకు భారీ వరద చేరింది. ఎవరూ జలపాతం వైపు వెళ్లొద్దని అటవీ, పోలీసు శాఖల అధికారులు ఆంక్షలు విధించారు.

నీట మునిగిన పంటలు

సిరికొండ: మండలంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. సిరికొండ మండల కేంద్రంతోపాటు రాంపూర్ (బి), పొన్న, నారాయణ్ పూర్, నేరడిగొండ (జి) తదితర గ్రామాల్లో ఉదయం ఒక్కసారిగా వాగుల్లో వరద పెరిగింది. నీరు పెరగడంతో పత్తి, మొక్కజొన్న, సోయా పంటలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. కొండాపూర్ గ్రామసమీపంలోని చిక్మాన్‌వాగుకు వచ్చిన వరదతో వంతెన వద్ద తాత్కాలికంగా నిర్మించిన మట్టిరోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో సిరికొండ నుంచి ఇంద్రవెల్లి వెళ్ళే ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తహసీల్దార్ తుకారాం, ఎస్సై పూజ, సర్వేయర్ గణేష్ పలు గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

గుడిహత్నూర్: మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. తోషం బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహించింది. దీంతో వాహనాల రాకపోకలకు రెండు గంటల అంతరాయం ఏర్పడింది. మండలకేంద్రంలోని మహంకాళి, టాకీగూడ గ్రామాల్లో పలువురి ఇళ్లలోకి వరద చేరింది. గుడిహత్నూర్‌లో వాగు ఉప్పొంగి ప్రవహించడంతో వరద తాకిడికి రోడ్డు కోతకు గురైంది.

ఇచ్చోడ: మండలంలోని కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండల కేంద్రంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, టీటీడబ్లూఆర్ పాఠశాల, కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల భవనాలు నీటిలో మునిగిపోయాయి.

నార్నూర్: నార్నూర్, గాదిగూడ మండల వాగులు పొంగిపొర్లుతున్నాయి. చిత్తగూడ, దన్నుగూడ, బాబేఝరి, మంజరి, చోర్గవ సుంగపూర్, ఖైర్దత్వాలో కోర్డినేటింగ్ బ్రిడ్జి, మేడిగూడ, దాబా, పరిసర ప్రాంతాల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తోంది. ఖడ్కివాగు వద్ద ప్రజలు దాటకుండా పోలీస్ సిబ్బంది బారికేడ్లను ఏర్పాటుచేశారు. ఎంపల్లిఘాట్ ముడుపులవద్ద రోడ్డు కొట్టుకుపోవడంతో ఆశ్రమపాఠశాల ఝరి హెచ్ఎం రవీందర్ అదుపు తప్పిపడిపోయాడు.

బోథ్: మండలంలోని దన్నూర్ గ్రామ పరిసరాల్లో ఉన్న వాగులు వరదతో ప్రవహిస్తున్నాయి. సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై శ్రీసాయితో కలిసి వరద పరిస్థితిని పరిశీలించారు. బోథ్, సోనాలలో వాగులన్నీ పొంగి ప్రవహిస్తున్నాయి. చింతలబోరి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో 11గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బ ందుల ఏర్పడ్డాయి. సాయినగర్ కాలనీలోని పలువురి ఇళ్లలోకి నీరుచేరింది. అప్రమత్తమైన అధికారులు చర్యలు చేపడుతున్నారు. మండలకేంద్రంలోని సహకారసంఘం గోదాంలో వరదనీరు చేరింది. ఫలితంగా దాదాపు 210 వరకు బస్తాలు నానిపోయాయి.

బాసర: బాసర వద్ద గోదావరి నది వరద ప్రభావం తీవ్రమవుతోంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో వరద నీరు భారీగా వచ్చి చేరడంతో నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు శివాలయం సమీపంలోని స్నానఘట్టం వద్ద మాత్రమే అనుమతి ఇస్తున్నారు. అదికూడా లోపలికి వెళ్లకుండా కఠిన ఆంక్షలు విధించారు.

భైంసా: గడ్డెన్న ప్రాజెక్టులోకి భారీగా వరద వస్తోంది. శనివారం 5వరద గేట్లను ఎత్తి సుద్దవాగులోకి 20వేల క్యూసెక్కుల నీటిని వదిలేశారు. నీటిని సుద్దవాగులోకి వదిలివేయడంతో అక్కడి ప్రాంత పంట పైర్లు దెబ్బతిన్నాయి.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

ఆదిలాబాద్‌టౌన్: వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పర్యటించారు. స్థానిక మహాలక్ష్మీ వాడ, తిర్పెల్లి, జి.ఎస్ ఎస్టేట్ తదితర కాలనీలో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలపై మున్సిపల్ కమిషనర్ రాజుకు విస్తృత సూచనలు చేశారు. వందల ఎకరాలు దెబ్బ తిన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పరిహారం అందించాలని పేర్కొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సబ్‌కలెక్టర్ పర్యటన

వరద ముంపు పొంచి ఉన్న ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ పర్యటించారు. భైంసాలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండర్ అమర్ ప్రతాప్ సింగ్‌లు కలిసి గడ్డెన్న వాగు ప్రాజెక్టు వద్దకు వెళ్లి వరద పరిస్థితిని సమీక్షించారు. అంతర్గత రోడ్లు, ప్రధాన రోడ్ల మార్గంలో వర్షపు నీరు నిల్వ కుండా ఎలాంటి ముంపు సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు గాను తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్‌ను ఆదేశించారు. అలాగే వరద నీటితో ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో భైంసా ఆర్టీసీ డీపో అధికారులు అప్రమత్తమయ్యారు.

భీంపూర్: మండలంలో భారీ వర్షం కురిసింది. పిప్పల్‌కోటి మోడ్‌వద్ద, బీంపూర్‌నుంచి గుంజల వెళ్లే వాగు, అంతర్గవ్ గ్రామంలో ఉన్న వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. పెన్ గంగ ఉధృతంగా ప్రవహిస్తోంది.


ఆదిలాబాద్‌లోని పాత జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వరద


తాంసిలో నీటమునిగిన పత్తి పంట


గుడిహత్నూర్ మండలం టాకీగూడలోని ఓ ఇంటిలో చేరిన వరద


ఇచ్చోడలోని సిరిచెల్మ పరిధిలో నీట మునిగిన పత్తిపంట, మొక్కజొన్న


గోదాంలో యూరియా బస్తాల కింద నిలిచిపోయిన వరద నీరు


వరద ప్రభావిత కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్


బాసర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది


అలుగు పారుతున్న కరత్వాడ చెరువు


ఉప్పొంగి ప్రవహిస్తున్న పొచ్చెర జలపాతం



ఖడ్కిలో కోర్డినేటింగ్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బారికేడ్లు

నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద

- మంజీరా వెంట 31 వేల క్యూసెక్కుల వరద
- నిజాంసాగర్‌లో 8.678 టీఎంసీలకు చేరిన నీటి సామర్థ్యం
- ప్రాజెక్టు నిండుతుండడంతో రైతుల్లో హర్షం


నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. మంజీరా వెంట 31 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టులో క్రమంగా నీటి నిల్వ పెరుగుతోంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు 8.678 టీఎంసీలు ఉంది. సింగూరు ప్రాజెక్టు వరద గేటు ఈనెల 13న రాత్రి 11వ గేట్‌తో పాటు జెన్కో గేట్లను ఎత్తి దిగువకు వీటిని విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లలోని మరో నాలుగు గేట్లను ఎత్తి శనివారం నుంచి 43,176 క్యూసెక్కుల వరదని నిజాంసాగర్‌కు మంజీరా వెంటా విడుదల చేస్తూ ఉన్నారు. సింగూరు ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతాల ద్వారా 31,412 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ ప్రాజెక్టు గేట్లలోని 6, 8, 9, 10, 11 గేట్లనే ఎత్తి 40821 క్యూసెక్కుల వరద నీరు శంకు గేట్ ద్వారా 2380 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. సింగూరు ప్రాజెక్టులో 29.917 టీఎంసీలకు గాను 21.849 టీఎంసీల నీటి సామర్థ్యానికి చేరుకుంది. వర్షాలు కురుస్తూ ఉండటంతో సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిన నిండుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


ఉమ్మెడ తీరం వద్ద నదిలో ప్రవహిస్తున్న వరద


ప్రస్తుత నీటి నిల్వతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

ఎస్సారెస్పీకి జలకళ

మెండోర, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద పెరుగుతోంది. ఈ సందర్భంగా ప్రాజెక్టులోకి 1,04,879 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని పేర్కొన్నారు. పర్యాటకులు ప్రాజెక్టు అందా లను తిలకించడానికి ప్రాజెక్టుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల 80 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రానికి 1083.00 అడుగుల 53.62 టీఎంసీల నీటినిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జూన్ 1నుంచి ప్రా జెక్టులోకి 4టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నిండుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మెడ గోదావరిలో వరద ఉధృతి

నందిపేట: మండలంలోని ఉమ్మెడ శివారులో ఉన్న గోదావరి నదిలో వరద ఉధృతి పెరిగింది. నందిపేట మండలం ఉమ్మెడ, నిర్మల్‌లోని లోకేశ్వరం మండలం పంచగుడి శివారుల మధ్యలో ఉన్న గోదావరి నదిపై నిర్మించిన వంతెనను వరద తాకుతున్నట్లు కనిపిస్తోంది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా విష్ణుపురి, బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తిరు. దీంతో ఆ ప్రాజెక్టుల నీరు దిగువకు ప్రవహించడంతో ఉమ్మెడ తీరంలో ఉన్న గోదావరి నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మరింత వరద పెరిగితే గట్టునఉన్న పురాతన ఆలయం శ్రీ ఉమామహేశ్వర ఆల యం మునిగిపోతుందని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికే వరద నీరు ఆల యం సమీపానికి చేరింది. నదిలో నీటి ప్రవాహం పెరగడంతో వంతెనపై ప్రయాణికులు ముఖ్యంగా యువత సెల్ఫీలు దిగుతున్నారు.

మంజీరాకు చేరిన వరద

సాలూర: మంజీరా నదికి వరద చేరింది. దీంతో సాలూర కింది బ్రిడ్జి నుంచి వర్షపు నీరు ప్రవహిస్తోంది. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మంజీరకు భారీ వర్షపు నీరుచేరింది. దీంతో మంజీరాపాత వంతెన నుంచి నీరు ప్రవహిస్తోంది. మరో రెండు రోజులు భారీవర్షాలు ఉన్నాయన్న సూచనలతో ప్రయాణికులు అటు వైపుగా వెళ్లకుండా అధికారులు అప్రమత్తమై తగు చర్యలు చేపడుతున్నారు.

గొప్ప నాయకుడు వాజపేయ్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు అటల్ బిహారి వాజపాయ్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం అటల్ బిహారి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి అటల్‌బిహారి వాజపాయ్ అన్నారు. జాతీయ పునర్నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే ఆర్‌ఎస్‌ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు. రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్ధి లక్ష్యంగా ప్రజాసేవే మార్గంగా ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీ అధ్యక్షుడిగా, భారతీయ జనతాపార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించి పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారని అన్నారు. మొదట రెండు ఎంపీ స్థానాలకే పరిమితమై ఉన్న పార్టీని ప్రభుత్వం స్వతాహాగా ఏర్పాటు చేసేలా కృషి చేసిన గొప్ప రాజనీతిపరుడు అటల్ బిహారి వాజ్‌పాయ్ అని కొనియాడారు. మూడు సార్లు భారత ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసి రాజకీయ పార్టీలకు అతీతంగా అందరి మన్నలను పొందిన నాయకుడు అన్నారు. అటల్ బిహారి నాయకత్వంలో భారతదేశంలో విద్య, వైద్యం, మౌలిక సదుపా యాల కల్పనకు బాటలు వేశారని అన్నారు. నేటి యువతరం రాజకీయ నాయకులు అటల్‌బిహారిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మల్లేష్‌యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, నాగరాజు, వీరేందర్, హరీష్‌రెడ్డి, పంచరెడ్డి శ్రీధర్, పవన్, చిరంజీవి, కిశోర్, భూమేష్, మురళి, హరీష్, రాములు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

ఇందల్వాయి,ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):క్రీడల్లోగెలుపోటములు సహజమని ఓడిన వారు కుంగిపోకుండా గెలుపుకోసం కృషి చేయాలని యూత్ సభ్యులు పేర్కొన్నారు. మండలంలోనీ నల్లవెల్లి గ్రామంలో అవుసుల నర్సయ్యచారి స్మారకార్థం వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 10 టీమ్ లు పాలొ నగా విన్నర్ గా 2007-08 పదో తరగతి బ్యాచ్ గెలుపొందగ, రన్నర్‌గా విశ్వకర్మ యూత్ గెలుపొందారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

» సీపీ సాయిచైతన్య

రుద్రూరు/వర్ని, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సాయి చైతన్య సూచించారు. శనివారం రుద్రూరు మండలంలోని బొప్పాపూర్ గుండ్ల వాగు వర్షాలకు లోలెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరద జలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ లో లెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరద జలాలు ప్రవహించేటప్పుడు ప్రజలు ఎవరు కూడా రోడ్డు దాటడానికి ప్రయత్నించవద్దని సూచించారు. సమీపంలో లో తట్టు ప్రాంతంలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల అధికారులను, గ్రామ అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామాల్లోని వర్షాల వల్ల కలిగే నష్టాలను ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సిందిగా గ్రామస్థాయి అధికాడులను ఆదేశించారు. మండల ప్రజలు ఎవరు కూడా వాగులు, కాలువలు, చెరువుల్లోకి చేపలు పట్టేందుకు వెళ్లనీయవద్దని ఎవరివైన పాత ఇల్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి మండల అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రానున్న రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని తెలియజేశారు. వీరితో పాటు బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రుద్రూర్ సీఐ ఆర్.కృష్ణ, వర్ని ఎస్ఐ మహేష్, రుద్రూర్ ఎస్ఐ సాయన్న, వర్ని ఎంపీడీవో వెంకటేష్ తదితరులున్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సీపీ పర్యటన

వర్ని, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. శనివారం వర్ని మండలం జలాల్‌పూర్, సైద్‌పూర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. లోలెవల్ వంతెనపై నుంచిపొంగి పొర్లుతున్న వరద జలాలు ప్రవహించేటప్పుడు ప్రజల దాటడానికి ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. గ్రామాల్లో వర్షాల వల్ల కలిగే నష్టాలను తెలుసుకుని ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. కాలువలు, చెరువుల్లోకి చేపలు పట్టేందుకు వెళ్లరాదని, పాత ఇల్లు ఉంటే అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అత్యవసర సమయంలో వందకు డయల్, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700కు సమాచారం ఇవ్వాలని కోరారు. రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని శ్రీనివాస్, సీఐ కృష్ణ, ఎస్సైలు మహేష్, సాయన్న, వర్ని ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

నగరాన్ని ముంచేసిన ముసురు

సుభాష్‌నగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):నగరంలో ఉదయం నుంచి వర్షం పడుతూనే ఉంది. తెల్లవారుజామున నుండే ప్రారంభమైన వర్షం మధ్యాహ్నం 3గంటల వరకు వకర్షం కురుస్తూనే ఉంది. కృష్ణాష్టమి సెలవుదినం కావడంతో ఉద్యోగులు, విద్యార్థులు ఇంటి వద్ద నుండి బయటకు రాలేదు. దేవాలయంలో కూడా నామమాత్రంగానే భక్తులు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురు ఉండటంతో రోడ్లపైన సందడి లేకుండా పోయింది. ఇంట్లో నుంచి బయటకు వస్తే తప్పనిసరిగా రెయిన్‌కోట్, గొడుగులను ఆశ్రయించారు.

సిర్నాపల్లికి రాకపోకలు బంద్

ఇందల్వాయి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సిర్నాపల్లి వాగు పొంగి పొర్లుతోంది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. ఆర్అండ్‌బి రోడ్డు తక్కువ ఎత్తులో ఉండడం తో వరద నీరు బ్రిడ్జి పై నుండి పోవడం తో రాక పోకలు నిలిచి పోయాయి. రోడ్డు దాటే వారు ట్రాక్టర్ సహాయం తో ఒడ్డున చేరుకున్నారు. వరద ఉధృతి తగ్గే వరకు సిర్నాపల్లి బ్రిడ్జి వద్దకు ఎవరు రావద్దని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. సిర్నాపల్లి బయటకు వెళ్లడానికి ఆర్అండ్ బీ రోడ్డు ద్వారానే ఇతర ప్రాంతాలకు వెళ్ళే అవకాశం ఉందని దీంతో గ్రామస్తులు ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

దుర్గాదేవి ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

● హాజరైన అర్బన్ ఎమ్మెల్యే, నుడా చైర్మన్

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):నగరంలోని గుర్బాబాది రోడ్‌లోని గుమస్తా కాలనీలో కొలువుదీరిన దుర్గాదేవి ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నుడా చైర్మన్ కేశవేణు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి హాజరై ప్రమాణస్వీకారం చేయించారు. అధ్య క్షుడిగా విజయ్‌కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బాబురావు, కోశాధికారిగా వేణుగోపాల్, సదాశివ, గౌరవ అధ్యక్షుడిగా మల్లేష్ యాదవ్, సందీప్, ఉపాధ్య క్షుడిగా కిషన్, సంతోష్, అనిల్, కార్యదర్శులుగా వెంకటేశ్, రాజేష్, కార్యవర్గ సభ్యులుగా దుబ్బయ్య, దానాజీ, గంగోని ఊషన్న, సంతోష్, శ్రీనివాస్, ప్రవీణ్, మహిపాల్‌రెడ్డి, హరీష్, గౌరవ సలహాదారులుగా రాజేందర్, భీమన్నలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే నిధుల నుండి ధన్‌పాల్ 5లక్షలు, ధన్‌పాల్ విఠల్ లక్ష్మీబాయి ట్రస్ట్ ద్వారా 1లక్ష ఆలయానికి అందజేశారు. మాజీ కార్పొరేటర్ ప్రవళిక, శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో పర్యటించిన కలెక్టర్

» బోధన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోధన్,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో శనివారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పట్టణంలో పర్యటించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి వార్డు నెంబర్ 35, 24వ వార్డులలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోధన్ పట్టణ ప్రజలు కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండరాదని ఆయన పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రపరుస్తూ వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. పట్టణంలోని పలు వార్డులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజల సమస్యలను తీర్చడానికి ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. అధికారులు 24గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దన్నారు. చెరువులు, కుంటల వైపు వెళ్లవద్దన్నారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాల వైపు పిల్లలు, పెద్దలు వెళ్లవద్దన్నారు. వర్షాలు తగ్గే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్, ఏఈ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ గణేష్ తదితరులున్నారు.

'ముసురు'కున్న వర్షం

(5వ పేజీ తరువాయి)

యద్గార్‌పూర్ చెరువు అలుగు పారుతుండగా మోపాల్ మండలం మంచిప్ప చెరువు కూడా అలుగు పారుతుంది. త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాలో మొత్తం 1,086 చెరువులు ఉండగా ఇప్పటి వరకు 61 చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి. 25 శాతంలోపు నీటి సామర్థ్యం 291 చెరువులు ఉండగా 50 శాతంలోపు 345 చెరువులు, 75 శాతంలోపు 307 చెరువులు ఉన్నాయి. వంద శాతం లోపు 82 చెరువులు నిండినట్లు అధికారులు చెబుతున్నారు.

శ్రీరాంసాగర్‌కు భారీగా ఇన్‌ఫ్లో...

జిల్లాలో కురుస్తున్న వర్షాలతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. శనివారం సాయంత్రం 6గంటల వరకు ప్రాజెక్టులోకి లక్షా 4వేల 879 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో క్రమంగా నీటిమట్టం పెరుగుతుంది. 81 టీఎంసీల సామర్థ్యం కలిగిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రస్తుత నీటి మట్టం 54.628 టీఎంసీలకు చేరుకుంది. ఇలాగే వరద కొనసాగితే మరో రెండు మూడు రోజుల్లో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్...

ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని పరిశీలించారు. జలాల్‌పూర్ వద్ద లోలెవల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద జలాలను పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జలాల్‌పూర్ - బడాపహాడ్ మధ్య రాకపోకలను నిలిపివేయాలని అధికారులకు సూచించారు. ప్రధాన రహదారుల పై నుంచి వరద జలాలు ప్రవహిస్తున్న చోట ఇరువైపులా పోలీసు బందోబస్తు నిర్వహించాలని అన్నారు. గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న దృష్ట్యా శ్రీరాంసాగర్ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువుల కాపర్లు, గొర్రె కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సాధారణ ప్రజలు ఎవరూ కూడా గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దన్నారు. అంతకుముందు కలెక్టర్ నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్ స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీలను పరిశీలించారు. బోధన్ పట్టణంలోని షర్బతీ కెనాల్, సరస్వతీనగర్ ప్రాంతాల్లో పర్యటించి స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితిని పరిశీలించి పోలీసు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ తనిఖీ...

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో శనివారం ఆయన కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసి అప్రమత్తంగా ఉండాలని వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తితే కలెక్టరేట్‌లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462-220183 కు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు.

బంజారా నాయకుల అరెస్టు

(5వ పేజీ తరువాయి)

ససేమిరా అనడంతో ఉన్నత అధికారులకు తెలుపగా ఏ సిపి వెంకట రాజారెడ్డి, సీఐ లతో కలిసి ఇందల్వాయి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. తాండా వాసులను ఒప్పించే ప్రయత్నం చేసిన వినకపోవడం తో అరెస్టు చేసిన వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. దీంతో తాండా పెద్దలతో ఏసీ పి. మాట్లాడుతూ 787 సర్వే లోని స్థలం కోర్టు కేసు నడుస్తుందని అలాంటి స్థలం లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టా రాదని తండా పెద్దలకు వివరించారు. దీంతో తాండాపెద్దలు తీజ్ పండుగ నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో ఏసిపి పోలీస్ స్టేషన్ నుండి వెళ్ళి పోవడం తో ఆయా గ్రామాల బంజారా నాయకులు వెళ్ళిపోయారు. దీంతో బంజారాలు తీజ్ పండుగ నిర్వహిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.

కృష్ణం వందే జగద్గురుమ్

(5వ పేజీ తరువాయి)

నిర్వహించిన వేడుకల్లో సంఘ ప్రతినిధులు ప్రత్యేక పూజలు జరిపారు. సీతారాంనగర్ కాలనీలో గల కృష్ణ మందిరంలో కొలువుదీరి న శ్రీకృష్ణుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్ర త్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనవెంట మాజీ కార్పొరే టర్ ప్రవళిక, శ్రీధర్, ఆలయకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. నిజామాబాద్‌అర్బన్ అథారిటీ చైర్మన్‌కేశవేణు పూజలు నిర్వహించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నిజామాబాద్, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి జరిగిగింది. ఆర్మూర్ ప్రాంతానికి చెందిన మెడికల్ రిప్ గా పనిచేసే సాయికుమార్ (26) తన బంధువు హైదరాబాద్ నుండి వస్తున్నాడని కారులో అతనిని తీసుకు రావడానికి వెళ్లి, తిరుగు ప్రయాణంలో బిక్నూర్ మండలం జంగంపల్లి వద్ద రోడ్డు ప్రమాదం బారిన పడ్డాడు.అతనితో పాటు ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా సాయికుమార్ అనే వ్యక్తిని నిజామాబాద్ లోని ప్రైవేటు హాస్పటల్లో చేర్పించారు. అతని చేతికి కాలుకు గాయమైందని చెప్పి హాస్పిటల్ వర్గాలు చేర్చుకొని ట్రీట్మెంట్ ప్రారంభించారు. వైద్యం చేస్తుండగా సాయికుమార్ మరణించాడని తెలపడంతో బంధువులు ఒక విధంగా దిగ్భ్రాంతి చెందారు.ఈ విషయంలో మృతుడి బంధువులు, అతనితో పనిచేసే మెడికల్ రిప్రజెంటివ్ సంఘం సభ్యులు ఆసుపత్రి చేరుకొని ధర్నాకు దిగీనారు.

ఖిల్లా రామాలయాన్ని సందర్శించిన భక్తరామదాసు మనమడు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):ఖిల్లా రఘునాథ రామాలయాన్ని భక్తరామదాసు మనమడు కంచర్ల వెంకటరమణ శనివారం సందర్శించారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు జరిపారు. ఇందూరు భద్రాద్రిగా ఖిల్లా రామాలయం ఉందని అన్నారు. అనంతరం సారంగపూర్ హనుమాన్ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నర్సింహాచారి, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, వెంకటస్వామి, గంగాధర్, శంకర్, వీరేశం, అశోక్, తదితరులు వెంట ఉన్నారు.

నీటి గుంతలో పడి ఒకరి మృతి

ఇందల్వాయి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):సిర్నాపల్లి గ్రామం నుండి గన్నారం గ్రామానికి వస్తుండగా కాలు జారి బండ పై పడి నీటి గుంటలో పడి నాగపురి పురేందర్ గౌడ్ (52) అనే వ్యక్తి మరణించినట్లు ఎస్ఐ సందీప్ శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన నాగపురి పురేందర్‌గౌడ్ కూలిపని చేస్తూ గన్నారం గ్రామంలో కల్లు దుకాణంలో లేబర్ పని చేస్తూ జీవించేవాడు. రోజు వారి పనిలో భాగంగా శనివారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి నడుచుకుంటూ గన్నారం గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు పక్కన మూత్రానికి వెళ్లే సమయంలో కాలు జారీ బండపై పడి తనకు గాయమై వర్షపు నీరుతో ఏర్పడిన చిన్న గుంటలో పడి లేవలేని స్థితిలో ఉండి ఊపిరాడక చనిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. భార్య నాగపురి భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

జ్వరాల కాలం జర పైలం

(5వ పేజీ తరువాయి)

కేంద్ర ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో జ్వర బాధితులు చికిత్స పొందుతున్న వార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్లు సరిపోయేలా ఉన్నారా, బెడ్స్ ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డా క్టర్లు సరిపడా లేకపోతే ఇతర జిల్లాల నుంచి పంపుతా మని సీజనల్ వ్యాధులు, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మూడు నెలల మందుల స్టాక్ ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు జిల్లా ఆసుపత్రిలో పరిస్థితులను తెలుసుకునేందుకే తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిని సైతం తనిఖీ చేసి అక్కడ జ్వరం కేసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ రాములు, వైద్యులు నాగమోహన్, సరస్వతి, తదితరులు ఉన్నారు. అలాగే డిచ్‌పల్లిలోని 30 పడకల ఆసుపత్రిని కూడా మాట్లాడుతున్న డీఎంఈ నరేంద్రకుమార్, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ సందర్శించారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

(5వ పేజీ తరువాయి)

సంఘం వెనకాలో నివసిస్తున్న దోసాయి శ్రీనివాస్ కుమారుడు సుశాంత్ పై శుక్రవారం సాయంత్రం కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుశాంత్ ఇంట్లో నుండి బయటకు వెళ్లిన కొద్దిసేపటికే కుక్కలుదాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో ఇది గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే కేకలు వేయడంతో కుక్కలు పారిపోయాయని తెలిపారు. కు టుంబ సభ్యులు గమనించకపోతే బాలుడి ప్రాణం పోయే దని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాలుడితో పాటు మరో బాలికపై కూడా దాడికి కుక్కలు ప్రయత్నిం చడంతో కేకలు వేస్తూ బాలిక ఇంట్లోకి పరుగులు తీసిం దని స్థానికులు తెలిపారు. మాధవనగర్, బ్యాంకు కాలనీ లో కుక్కల బెడద పెరిగిపోతున్న విషయాన్ని స్థానిక మాజీ కార్పొరేటర్ ప్రమోద్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డా రు. ఇప్పటికైన అధికారులు స్పందించి పెరిగిపోతున్న కు క్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎకో బ్యాగ్స్..

(5వ పేజీ తరువాయి)

పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో పాటు సీఎం, డిప్యూటీ సీఎం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటోతో కూడిన బ్యాగులను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయనున్నారు. జిల్లాలో ఇప్పటికే 4లక్షల 3వేల 510 రేషన్ కార్డులు ఉండగా ఇందులో అంత్యోదయ కార్డులు 20వేల 910, అన్నపూర్ణ కార్డులు 1016, ఆహార భద్రత కార్డులు 3లక్షల 81వేల 584 ఉన్నాయి. మొత్తం జిల్లాలో 13లక్షల 94వేల 503 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇటీవల జిల్లాలో కొత్తగా 11వేల 852 రేషన్ కార్డులు జారీ చేయగా 84వేల 232 మందిని రేషన్ కార్డులలో కొత్తగా యాడ్ చేశారు. మరిన్ని కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సెప్టెంబర్ కోటా వస్తే తప్ప కొత్త రేషన్ కార్డుల సంఖ్య తేలే అవకాశం ఉంది.

నచ్చజెప్పి.. బొట్టుపెట్టి..

(5వ పేజీ తరువాయి)



జిల్లాలోని మొదటి అమ్మ వృద్ధుల సంఘం

జరిగిందని కుంట గంగాధర్ తెలిపారు.

సంఘాల ఏర్పాటు ఇలా..

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో 60 ఏండ్లు నిండిన మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్పించి వారు పొదుపు చేసేలా అవగాహన కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన ప్రత్యేక యాప్‌లో వారి పేర్లను నమోదు చేసి బ్యాంకు ఖాతాలు తెరుస్తున్నారు. ఇతర సంఘాల మాదిరిగానే ప్రతి నెలా గ్రూప్ సమావేశాలు నిర్వహించి సభ్యుల కోరిక మేరకు పొదుపు చేసిన వాటి నుంచి రుణాలు అందించే సౌకర్యం కల్పిస్తున్నారు. ఇప్పటికే సంఘాల నుంచి 60 ఏండ్లు దాటిన వారు ఉంటే వారిని ఆ గ్రూపులో నుంచి తొలగించకుండా వృద్ధ సంఘాల్లోకి మారుస్తున్నారు. ఒక్కో సంఘంలో 10 మంది సభ్యులు ఉండేలా గ్రూపులు ఏర్పాటు చేస్తారు. ఎవరైనా సభ్యులు మరణించినా, ఇతర ప్రాంతాలకు వెళ్లినా ఆ గ్రూపులో మరొక సభ్యురాలిని చేరుస్తారు. మహిళల పొదుపులు, రుణాల కోసం నెలనెలా సమావేశాలు నిర్వహిస్తారు. రుణాల చెల్లింపుల విషయంలో నియంత్రణ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయా సంఘాలు 60 ఏండ్లు నిండిన వారిని గుర్తించి వృద్ధ మహిళా సంఘాల్లో చేరుస్తున్నారు.

పొదుపు పుటల్లో కొత్త అడుగులు

మహిళా పొదుపు సంఘాల మాదిరే ఇప్పుడు కొత్తగా వృద్ధుల సంఘాల ఏర్పాటును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మహిళలు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకున్నప్పుడు రివాల్వింగ్ ఫండ్ రూపంలో ఆర్థికసాయం అందజేసినట్లే ప్రభుత్వం వృద్ధుల సంఘాలకు కూడా రుణాలు ఇవ్వనున్నారు. ఈ వృదుల సంఘాల్లో.. 60 ఏళ్లు పైబడిన మహిళలు ఒకే సంఘంలోనే సభ్యులుగా కొనసాగవచ్చు. ఒక సంఘంలో కనీసం పదిమంది, గరిష్ఠంగా 20 మంది సభ్యులుగా కొనసాగవచ్చు. కొండ ప్రాంతాలతోపాటు ఇతర గిరిజన ప్రాంతాల్లో అత్యంత వెనుకబాటుతనంతో ఉండే వారైతే కనీసం ఐదుగురితోనే సంఘం ఏర్పాటు చేసుకోవచ్చు.

మూడు విభాగాలుగా..

సంఘాల ఏర్పాటుకు వృద్ధులను మూడు విభాగాలుగా విభజించారు. 1. తమ వ్యక్తిగత పనులు సొంతంగా చేసుకుంటూ, జీవనోపాధి కోసం ఇతర పనులు కూడా చేసుకునేవారు. 2. తమ పనులు మాత్రమే చేసుకుంటూ, ఇంకేమీ చేయలేని వారు. 3. వ్యక్తిగత పనులకు వేరే వాళ్లపై ఆధారపడే స్థితిలో ఉన్న వారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా మొదటి రెండు విభాగాల వారితో మాత్రమే సంఘాల ఏర్పాటును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

ఈ సంఘాల ఏర్పాటు ఎందుకంటే..

వృద్ధాప్యంలో కూడా వారు సమాజంలో గౌరవంగా జీవించేహక్కును ప్రోత్సహించడం. కుటుంబ ఇబ్బందుల కారణంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నప్పుడు వారి మనసు బాగుండేలా సంఘ సభ్యులందరూ కలిసి కూర్చొని మాట్లాడుకోవడాన్ని ప్రోత్సహించడం. వృద్ధాప్యంతో వచ్చే ఆరోగ్య సమస్యలపై పరస్పరం మాట్లాడుకోవడం ద్వారా వారిలో అవగాహన పెరిగేలా చూడటం.

మహిళా సంఘాల్లో చేరి ప్రయోజనాలు పొందాలి

● కుంట గంగాధర్, ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఐకేపీ ఏపీఎం ఏర్గట్ల



ప్రతీ ఒక్క మహిళ డ్వాక్రా సంఘాల్లో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందాలి. 60 సంవత్సరాలు దాటిన మహిళలతో పాటు వికలాంగులు, కిషోర బాలికలు కూడా సంఘాల్లో చేరేల కృషి చేస్తున్నాం. సంఘాల్లో చేరిన వారికి బ్యాంకు రుణబీమా, పది లక్షల వరకు ప్రమాద బీమా, ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు పొందవచ్చు. ఈ నెల 30 వరకు కొత్త సంఘాల ఏర్పాటుకై పక్షోత్సవాలు నిర్వహిసున్నాం.

శిథిలం.. వానొస్తే భయం

(5వ పేజీ తరువాయి)

సముదాయంలో ఏర్పాటు చేస్తే మేలు జరుగుతున్న అభిప్రాయం అధికారులు, ప్రజల్లో వ్యక్తమవుతుంది. స్థలం ఆదాతో పాటు ప్రభుత్వ నిధులు సైతం వృథా కాకుండా ఒకే సముదాయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండే అవకాశం ఉంటుంది. ప్రజలకు సైతం ఇబ్బందులు లేకుండా ఒకే చోట అధికారులు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది. డివిజన్ కేంద్రంలో కాంప్లెక్స్ భవనం నిర్మిస్తే మేలు జరుగుతున్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థలం ఇబ్బంది లేకపోవడంతో నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఉండవని అధికారులు పేర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే డివిజన్ కేంద్రంలో కాంప్లెక్స్ భవన నిర్మాణానికి చొరవ చూపాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం: సబ్‌కలెక్టర్‌వికాస్ మహతో

బోధన్‌లోని ఎంపీడీవో కార్యాలయం, మునిసిపల్ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. కార్యాలయాల సీలింగ్ వర్షాలకు దెబ్బతింది. ఇంజనీర్ల సూచనల మేరకు తాత్కాలిక మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. భవనాల దుస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. మునిసిపల్ కార్యాలయాన్ని మరో చోటుకు తరలించే ప్రయత్నం చేస్తున్నాం.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుడిని దర్శించుకుంటున్న అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్‌కల్చరల్/డిచ్‌పల్లి/ధర్పల్లి,ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని స్థానిక దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ధర్మసంస్థాపన కొరకు మహావిష్ణువు యొక్క రూపంగా అవతరించారని అన్నారు. ద్వాపర యుగంలో 8వ అవతారంలో శ్రీకృష్ణుడు జన్మించాడని ప్రపంచాన్ని ధర్మం మార్గంలో నడిపించిన మహనీయుడు అని అన్నారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు జీవితవృత్తాంతం, లీలలు తెలియజేస్తున్నాయని అన్నారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించే విధంగా చిన్నారులు కృష్ణ, గోపిక వేషాధారణలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని జన్మాష్టమి రోజున సంబరంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రపంచ దేశాల్లో కూడా కృష్ణాష్టమిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించడం శ్రీకృష్ణుడు యొక్క గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు. శ్రీకృష్ణుడు నాడు గోదేవతలను పూజించి గోవులను కాపాడాడని నేడు ఆ గోవులను వధించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవులను సంరక్షించినప్పుడే సమస్త మానవాళి ఆ యురారోగ్యాలతో ఉంటారని అన్నారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ ప్రవళిక, శ్రీధర్, ఆలయ కమిటీ ప్రతినిధులుపాల్గొన్నారు.

● నుడా చైర్మన్ కేశవేణు...

కృష్ణాష్టమి జన్మదినం పురస్కరించుకొని దుబ్బ శ్రీకృష్ణ ఆలయంలో నిజామాబాద్ అర్బన్ అథారిటీ చైర్మన్ కేశవేణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ పండుగను అంతా కలిసికట్టుగా చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు తదితరులు ఉన్నారు. డిచ్‌పల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో గల శ్రీకృష్ణ ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్ణ జన్మాష్టమి వడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చన, అభిషేకం, డోలారోహణ, రెండు పీటలతో సత్యనారాయణ వ్రతం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకిసవా, సంకీర్తన, భజన వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యక పూజలు నిర్వహించారు.

నిజామాబాద్ కల్చరల్:సంస్కార భారతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని నిర్వహించిన బాలగోకులం ఆకట్టుకుంది. చిన్నారులు శ్రీకృష్ణ, రాధా, గోపికల వేషాధారణలో అలరించారు. జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో నిర్వహించిన బాలగోకులం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. కృష్ణ వేషాధారణలో ఉన్న చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజ్‌కుమార్ సుబేదార్, సంస్కార భారతి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లిలోమండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో బలరామ కృష్ణ వేషాధారణలతో చిన్నారులను ఊరేగించారు. అనంతరం గ్రామ కమిటీ భవనం ముందు ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమానికి యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.